# స్ఫటిక చందం

శ్రీమతి వై.యస్.లత



"పోస్ట్" అన్న కేకతో చదువుతున్న పుస్తకం ప్రక్కన పడేసి యించుమించు పరిగెత్తూ వెళ్ళింది మాలతి గేట్ దగ్గరికి. తనలా పరిగెత్తి వెళ్ళకపోతే ఆ ఉత్తరాలు పోస్టుమాన్ ఇవ్వకుండా వెళ్ళిపోతాడేమో నన్నట్లుగా. పోస్టుమాన్ యిచ్చిన కవరు చూసి "అబ్బ! ఎన్నాళ్ళకి వ్రాసింది" అనుకుంటూ కవరు చింపి ఆత్రంగా చదవటం మొదలు పెట్టింది.

ప్రియమైన వదినకి,

ఇక్కడ మేం క్షేమం. అక్కడ అందరూ కులాసాగా వున్నారని తలుస్తాను. వదినా, ఆలస్యంగా వ్రాస్తున్నాను కదూ ఉత్తరం. నాకు తెలుసు. నా ఉత్తరం కోసం మీరంతా, ముఖ్యంగా నువ్వు - ఎంతగా ఎదురు చూస్తుంటావో; కాని ఏం చేయడం చెప్పు? ఇన్ని రోజులూ నీకేం వ్రాయాలో అంతా ఎలా వ్రాయాలో ఆలోచించుకోవడంతోనే సరిపోయింది. చివరికి ఎలాగో అలా నీకంతా చెప్పేయాలని మొదలుపెట్టేను మరి. ఎలా పూర్తిచేస్తానో అది ఉత్తరం చదవటం ముగించిన నీకే తెలుస్తుందిగా.

నా కొత్త కాపురం గురించి చెప్పబోయేముందు ఒక్క మాట చెప్పాలనిపిస్తోంది. 'శ్రీవారెంతో మంచివారు' అని. ఇలా నేనంటే, యిలా మొదలెట్టే పెళ్ళి కాకముందు 'నాకు పెళ్ళొద్దు - అదీ యిదీ' అంటూ కబుర్లు చెప్పి అటు కాపురాని కెళ్ళిందో లేదో ఎంత సంగనాచిలా కబుర్లు చెప్తోందో అని అనుకుంటున్నావు కదూ! నువ్వేమనుకుంటే నాకేంగానీ, నిజంగా 'ఆయన' చాలా మంచివారు. నా సంసారం ముచ్చట్లన్నీ తంటాలుపడి నీకు వ్రాయగలనేమోగానీ శ్రీవారి మంచితనం గురించి మాత్రం నీకు మాటల్లో చెప్పలేను.

యస్సెల్సీ పూర్తిచేసిన నన్ను కాలేజిలో చేర్పించడానికి అమ్మ నాన్న ఒప్పుకోక ఆడపిల్లకు చదువు చాలంటే వాళ్ళ బాధపడుతున్న నువ్వు, అన్నయ్యా పోట్లాడి పట్టుబట్టి నన్ను కాలేజిలో చేర్పించడానికి ఒప్పించేరు. దేవతలా నువ్వే నా కాలేజి ప్రవేశానికి కారణమయ్యేవు. కాలేజిలో అడుగుపెట్టిన నాటి నా సంతోషానికి పట్టపగ్గాలు లేకుండా పోయింది. కాని వదినా ఆతర్వాత ఏం జరిగిందో నీకు తెల్సుగా నచ్చమని పదిరోజులైనా కాలేజికి వెళ్ళానో లేదో నాన్న ఈ సంబంధం తెచ్చేరు. ఆరోజు పెళ్ళి చూపులనాడు - ఈయనమీద నాకెంత మండిపోయిందని! ఆ కోపంలో ఆయన్ని మింగేసేలా చూస్తూంటే - అలా చూస్తున్న నన్ను చూసి ఆయన నవ్వుతుంటే యిదంతా గమనిస్తున్న నువ్వు ప్రక్కన నవ్వేవు. అప్పుడే అంత యిదా? ముహూర్తం త్వరలోనే పెట్టిస్తాలే, అని గేలిచేసేవు. నీమాటలకి అందరు నవ్వుతున్నారే. గానీ నేనాయనవంక ఎందుకలా చూసేనో తెలిసినదెవ్వరికి? అంతా పరిహాసం పట్టించేవాళ్ళేగాని చెప్పినా వినిపించుకున్న దెవరు? గొప్ప సంబంధం, ఎన్నిజన్మల్లో పుణ్యం చేసుకుందో నాతల్లి అన్నీ కుదిరిన యిలాంటి సంబంధమింక ముల్లోకాలూ వెదికినా మనం తీసుకురాలేం అంటూ మురిసిపోయేరు అమ్మ, నాన్న. ఎం. ఏ. పాసయిన నువ్వు అమ్మావాళ్ళని ఒప్పించి బ్రహ్మప్రయత్నంమీద నన్ను కాలేజిలో చేర్పించిన నువ్వుకూడా - చదువుదేముంది లెద్దూ. యిలాంటి మంచి సంబంధం దొరకదు - పెళ్ళయ్యేక మీ ఆయన యిష్టపడితే అప్పుడు చదువుకోవచ్చులే అంటూ అమ్మమ్మ కబుర్లు మొదలెట్టేవు.

ఏమయితేనేం చివరికి అందరూ అనుకున్నట్లుగానే వైభవాతి వైభవంగా జరిపించేరు నా పెళ్ళి. చదువుకోడానికి ఒప్పుకోకపోగా ఒక్క రోజు ఎడబాటుకి కూడా ఆగలేనన్నట్లుగా వెంటనే తనతో తీసికెళ్ళిపోతానన్నారు ఈయనగారు. మనింట్లో ఆ రోజు శోభనం రోజు - నా కంతా ఏదో భయం భయంగా అన్పించింది. నా భయంతో తనకేం లెక్కలేనట్లుగా ఆ రాత్రి గడిచిపోయింది. ప్రొద్దునే యింక నువ్వు నన్ను చూసి ఒకటే నవ్వటం - అమ్మాయిగారేంటి క్రొత్త అందంలో వెలిగిపోతున్నారంటూ నోటికి వచ్చిందల్లా ప్రేలకం మొదలు పెట్టావు నీ వాగుడూ. పరిహాసాలూ కూడా యింకా పూర్తి కాకముందానే ఈయనగారు నన్ను బయల్దేరదియ్యడం జరిగింది కదూ!

నా క్రొత్త కాపురం ముచ్చట్లు వినాలని నువ్వు కుతూహలపడుతుంటే అంతానీకు చెప్పిందే ప్రొద్దున్న నన్నే మొహం అలా పెట్టవు నుందు మరి చెప్పలేనుగా.

అలా యిక్కడికి వచ్చేసేం. మేమిద్దరమేగా యిక్కడ వుంటేది. అంతా క్రొత్తగా అన్పించింది యింట్లో దేనికీ లోటు లేదు. ఒడిగుడిసి క్రింద పెట్టనక్కర్లేకు వున్నది యిద్దరమే అయినా వంటవాడు, పనిచేసేది నౌకరు, మా కంటె వీళ్ళ సంఖ్య ఎక్కువ యింట్లో - అన్నీ వాళ్ళే చూసుకుంటారు. కానీ వచ్చిన చిక్కల్లా ఎక్కడంటే - వదినా మన వూరు వదలి అంత పెద్దగా చెప్పుకోతగ ఊళ్ళకి పోలేదు సరిగదా. ఎలు గురితో కలివిడిగా తిరగడం కూడా చేతకాదు నాకు. యిక్కడికి వచ్చిన రోజు సాయంత్రమే పెద్దపార్టీ ఏర్పాటు చేసేరు. చాలా మంది వచ్చేరు పార్టీకి. ఒకేసారి అంతమంది పెద్ద పెద్ద ఆఫీసర్లు వచ్చి మిసెస్ శ్రీధర్ అంటూ నన్ను పలకరిస్తుంటే నాకు చాలా భయమేసింది. గుండెలు దడదడలాడేయి. ఆయన పరిచయం చేసినవాళ్ళకి

# చందా రేట్లు

## ప్రగతి

| | ఏజంటు ద్వారా | పోస్టు ద్వారా |
|---|---|---|
| 3 నెలలకు | 6.50 | 7.80 |
| 6 నెలలకు | 13.00 | 15.60 |
| 12 నెలలకు | 26.00 | 31.20 |

—సర్క్యులేషన్ మేనేజర్.


నమస్కారం పెట్టడం, షేక్ హేండ్యివ్వడం, విష్ చేసిన వాళ్ళకి థేంక్స్ చెప్పడం—వీటన్నింటి లోనే బెదిరి పోయేను నేను. మువ్వేమవలు పోనీయి అంతా అయోమయమనిపించింది. వదినా, అక్కడ. మనింట్లో - అన్నయ్య ఫ్రెండ్సు ఎవరు వచ్చినా, నాన్న కోసం ఎవరైనా వచ్చినా, మనం, ఆడ వాళ్ళం ఎవ్వరూ కనబడ కూడదుకదూ! కనీసం కాఫీ యివ్వడానికి కూడా యివతలకి రానిచ్చేవారు కాదు కదూ నాన్న. అలాంటి కట్టుబాట్లలో పెరిగిన నేను, యింతమంది మధ్యలో ఒక్కసారిగా పడే సరికి నాకు చాలా గాభరా వేసింది. దీనికి తోడు, ఆయన ఫ్రెండ్సులో ఒక్కరికీ తెలుగురాదు, అంతా యింగ్లీషు లేకపోతే హిందీ మాట్లాడేవారే. నాకా యింగ్లీషులో మాట్లాడడం చేతకాదు. హిందీ సరే సరి. వాళ్ళ మధ్యలో నా పని చూడాలింక. వాళ్ళని చూస్తూ కూర్చోడం తప్ప రెండోది చేతకాలేదు. ప్రతి ఒక్కరూ హల్లో అంటూ నన్ను పలకరిస్తోంటే, ఏం చెప్పమంటావు. నేను పడిన అవస్థ! పోని తెలిసినంతలోనే చిన్న చిన్న, మాటలు మాట్లాడు దామా అంటే చచ్చేభయం. సమయానికి ఒక్కటీ జ్ఞాపకం రాదు. ఆ భయంలో కనీసం థేంక్స్, యస్, నో, యిలాంటివి కూడా చెప్పలేక పోయేను, ఆయనకెక్కడ అవమానం జరుగుతుందో నని హడిలి చచ్చాను. ఆయన ఫ్రెండ్స్ కొంత మంది నాకు యింగ్లీషు రాదని తెల్సుకుని, పాపం వాళ్ళే వచ్చీరాని తెలుగు మాటలతో తంటాలు పడ్డారు గానీ. ఆ ఆఫీసర్ల భార్యలని చూడాలి. అంతా టకటకా మాట్లాడేవారే అసలే ఆడవారు. అందులో ఆఫీసర్ల భార్యలు. సొసైటీ లేడీస్ - యింగ్లీషు, హిందీ అనర్గళంగా మాట్లాడగలరు, ఇంక అలాంటి వాళ్ళు నా కోసమని కాస్తో కూస్తో తెలుగు వచ్చిన వాళ్ళన్నా మాత్రం తెలుగులో మాట్లాడ్తారా! అది వాళ్ళకి నామోషీకదూ! ఆ రోజు పార్టీలో నానా అవస్థపడ్డాననలాగ. ఎలాగయితేనేం పార్టీ అయి పోయింది. అంతా వెళ్ళిపోయారు. ఆరాత్రి. 'అబ్బ! ఏమిటండీ, అంతమంది వచ్చేరారు!' చచ్చాను బాబూ హడిలి' అంటే ఆయన పక పకా నవ్వి, 'మిసెస్ శ్రీధర్ అంటే మాటలా మరి' అన్నారు.

మిగతావన్నీ ఎలాగో అలా సర్దుకుపోగలనుగానీ ఆ ఆఫీసర్ల మధ్య, వాళ్ళ భార్యల మధ్య, ఆ సొసైటీలో మసలడం, నెగ్గుకు రావడం యిదంతా యింకా నాకు అయోమయంగా, గందరగోళంగానే వుంది వదినా. యింటికి వచ్చిన ప్రతి ఒక్కరూ మళ్ళీ వాళ్ళింటికి పిలుస్తారు. టీకనో, డిన్నరుకనో, దేనికో దానికి వెళ్ళకపోతే మర్యాదగా వుండదు. వెళ్తే ఆయన మర్యాద నిలబెట్టలేనేమోనని భయం "మీరొక్కరే వెళ్ళండి బాబూ నావల్లకాదు' అంటే ఆయన వినరు. ఇంక అక్కడికెళ్ళి దిష్టిబొమ్మలా కూర్చోవాలి నేను యిది తల్చు కుంటేనే చిరాకు, భయం, నాకు. అందుకే అసలు యింటికెవరైనా వస్తున్నారంటేనే భయంగా వుంటుంది. 'భగవంతుడా, వాళ్ళు మమ్మల్ని ఆహ్వా నించకుండా చూడ'మని మొక్కుకునే దాన్ని దేవుడికి. నా మొర ఆలకించి ఆ దేవుడు కనిక రించినా ఈ ఈ ప్రతి దేవుని కనికారం, ఉండదు. "వాళ్ళు పిలవలేదు కదండీ. వాళ్ళింటికెళ్ళటం ఎందుకింక!" అంటే "అర్థంలేకుండా మాట్లాడకు డార్లింగ్. బియుద్ది" అంటారాయన ఫార్మాలిటీస్ పేరుతో - ఆఫీసర్లందరిమీద మండిపోయేది నాకు. కానీ ఏం చెయ్యాలను!

వదినా, మొన్నరాత్రి డిన్నర్ ఏర్పాటుచేశా రింట్లోనే. రెండువందల మందికిపైగా వచ్చేరు జనం. యింక చూసుకో నాపని. అగ్నిపరీక్ష నాకది. ఆ రోజు వస్తుందంటేనే ఎక్కడలేని భయం పట్టు కుంది నాకు. అకస్మాత్తుగా ఏ జ్వరమో వచ్చి మంచం మీదనుండి లేవలేని పరిస్థితి ఏర్పడితే బాగుండు నన్పించింది. పోనీ జ్వరం వచ్చినట్లు నటిద్దామా అంటే ఆ ముచ్చటా తీరిపోయింది. ఒకనాడి.

ఆ మధ్య నొకరోజు ప్రొద్దున్న ఆఫీసుకెళ్తూ "రాధ సాయంత్రం ఫిలిప్స్ యింటికెళ్ళాలి. రెడీగా వుండు. కారు పంపిస్తాను" అన్నారాయన. నేనప్పుడే పీక కారిపోయేను. వాళ్ళసలే పారినర్స్ - కనీసం ఆ డే అందామన్నా వాళ్ళుట్నారనే నా కర్థమయి చావదమ్మా. ఏం చేయాలో తోచలేదు. చివరికి తెలివి నంతా ఉపయోగించి పనివాడితో 'అమ్మగారికి ఒంట్లో బాగా లేదట- పార్టీకి అట్నుంచటే మిమ్మల్ని ఒక్కరినే వెళ్ళిపొమ్మన్నారు సాయంత్రం 'అని ఆయనకి ఫోన్ చేయించి చెప్పించేను, 'పీడ వదిలి పోయిందిరా బాబూ' అనుకుంటూ హాయిగా డిసిరి పిల్చుకుని తీరిగ్గా కూర్చుని మిషన్ మీద క్రొత్తగా కొనుక్కున్న ఫుల్ వాయిల్ చీరమీద ఎంబ్రాయిడరీ చేస్తోంటే, కారు హారన్ విన్పించింది. ఉలిక్కి పడ్డాను. నాకు ఒంట్లో బాగాలేదని ఫోన్ చేయించే నన్న సంగతి జ్ఞాపకమొచ్చి కుట్టున్న దలాగే వది లేసి గబగబా వెళ్ళి శాలువ కప్పుకుని పడుకున్నాను. బెడ్ రూంలో- ఆయన కంగారుగా లోపలికొచ్చారు. ఏం రాధా ఏమైంది? ప్రొద్దున్న నే వెళ్ళేటప్పుడు బాగానే వున్నావు. ఈ లోపలే ఏమైంది?' అంటూ గుక్క తిప్పుకోకుండా ప్రశ్నలు వేసి, నుదుటిమీద చెయ్యివేసి చూసి జ్వరం లేదే" అన్నారు అవును మరి జ్వరంవుంటేగా అసలు! నాకేం చెప్పాలో తెలియ లేదు. 'జ్వరం కాదు తలనొప్పి - చాలా ఎక్కు వగా ఉంది' అన్నాను. మరి ఆ సంగతి ఫోన్లోనే చెపితే వచ్చేటప్పుడే డాక్టర్ని తీసుకు వచ్చేవాడ్నిగా' అంటూ ఫోన్ప్లైపు దారితీసారు. నాకు భయం వేసింది. ఇంక డాక్టర్ని తీసుకొచ్చి మందులని. టానిక్కులనీ నానాగోల చేస్తారు తీరి కూర్చుని అవన్నీ ఎక్కడ మింగను? సరిగ్గా వేసుకుంటానో, వేసుకోనో అని మందు తీసుకునేదాకా కదలరు. చిన్న మాత్ర మింగడానికే నేనెంత అల్ల హాసం చేస్తానో. మందు తీసుకోవడమంటే నా కెంత భయమో నీకు తెల్సుకదూ! ఇంక యిలా లాభం లేదనుకుని మంచంమీద నుండి లేచి వెళ్ళి, 'నాకు తలనొప్పి లేదు - ఏంలేదు, డాక్టర్కి ఫోన్ చెయ్యకండి' అని వారించేనాయన్ని. మరి ఎందుకలా ఫోన్ చేయించేవు అన్న ఆయన ప్రశ్నకి సమాధానంగా 'ఎక్కడికెక్కడకో పార్టీల కనో, డిన్నర్లకనో లాక్కుపోతారు నన్ను. నాకు సరిగ్గా మాట్లాడ్డంకూడా రాదు. ఈ రోజేమో ఫిలిప్స్ దగ్గరకో, ఎక్కడికో పార్టీకెళ్ళాలన్నారుగా. అక్కడి కొచ్చి తెల్లమొహంలా నేను నోరు వెళ్ళబెట్టు కూర్చోవలసిందే. రానంటే మీరు ఊరుకోరుగా. అందుకే ఈ వేషం' అన్నాను. ఆయన పగలబడి నవ్వటం మొదలుపెట్టేరు, నాకు ఉడుకుమోత్తన మేసి 'ఎందుకలా విరగబడి నవ్వడం' అంటే నవ్వక ఏం చెయమన్నావు? చక్కగా పార్టీ కెళ్దాం రావమ్మా అంటే ముసుగేసుకుని పడుకుని యిలా కబుర్లు చెప్తే నిన్నుచూస్తే నవ్వు రాదూ! డోంట్బీ సిల్లీ డియర్. త్వరగా డ్రెస్ అవ్వు ఊ క్విక్ క్విక్ టైమ్ లేదు, వెళ్ళిపోవాలి అంటూ తొందర చేసేరు.

నేనెంత మొత్తుకున్నా అదంత అరణ్యరోదనమే అయింది. యింక ఆరోజు పార్టీకి తర్వాత యింట్లో జరిగిన డిన్నర్కి తప్పనిసరిగా నేను అటెండ్ అయ్యేనని నీకు వేరే చెప్పక్కర్లేదు కదూ! డిన్నర్ ఎలా జరిగిందంటావా! డిన్నర్ కేం -

బ్రహ్మాండంగా జరిగింది. కాకపోతే మనవనే షోకేస్‌లో బొమ్మలా కూర్చోవడమయింది. అది నాకు మామూలేగా. ఆరోజలా ఒంట్లో బాగాలేదని ఎత్తువేసినప్పటినుండీ నే నెప్పుడయినా నిజంగానే శాస్త్ర నలతగావుండి పడుకున్నా ... ఈరోజు పార్టీలూ, డిన్నర్లూ ఏం ఉన్నట్లులేవే. నీకు ఎందుకని బాగాలేదు చెప్మా" అని నన్ను వెటకారంచేసి ఏడ్పిస్తుంటా రీయన.

వదినా యిదీ ఈయన, ఈయనగారి ఆఫీసర్ల సంగతి. ఇంక యింటి సంగతంటావా? యిల్లు చాలా బాగుంది. నేను వస్తానని ముందే ఫర్నీచరు అదీ కొనేశారు. ఇల్లు ఎప్పుడూ చాలా నీట్‌గా వుండాలి. అంతా పనివాళ్ళే చేసినా, వాళ్ళచేత దగ్గరుండి అన్నీ చేయించాలన్నమాట నేను. ఇక పోతే యింటిలో ఫోను ఒక గొడవగా వుండేది మొదట్లో సాధారణంగా కాల్స్ అన్నీ పనిపిల్లాడే రిసీవ్ చేసుకుంటాడు. వాడు లేనప్పుడు ఆ గోల నేను భరించాలి. నే నిక్కడికివచ్చిన రెండో రోజున ఏం జరిగిందో తెలుసా? ఫోన్ ఊరికే రింగవుతోంది. పనివాడింట్లో లేడు విసుక్కుంటూ రిసీవర్ తీశాను. ఎవరో శేఖరట. ఈయన డైరెక్టరట 'శ్రీధర్ ఉన్నాడా' అని అడిగాడు. లేరంటే 'ఎవరు మాట్లాడుతున్నారు? శ్రీధర్ ఎక్కడికెళ్ళాడు?' అని అడిగేడు. ఆయన అంతా యింగ్లీషులోనే అడుగుతున్నారు. నేను యేదో పిచ్చి పిచ్చిగా కొంచెం వరవాలేదన్నట్లుగా జవాబు చెప్పాను. అవతలి గొంతు ఏదేదో మాట్లాడ్డం మొదలు పెట్టింది. దాని సారాంశ మేమిటంటే, 'మిసెస్ శ్రీధర్, నిన్న పార్టీకి నేను అటెండ్ అవలేకపోయినందుకు చాలా విచారిస్తున్నాను. మీరు చాలా స్వీట్‌గా వుంటారని ఆఫీసులో చాలామంది ద్వారా విన్నాను. మిమ్మల్ని చూసే అదృష్టాన్ని నాకెప్పుడు కల్గిస్తారు అంటూ ఏంటేంటో మాట్లాడుతున్నారాయన. ఆయన ధోరణి నా కేం నచ్చలేదు కానీ ఏం చెయ్యను? ఆయన చెప్పినదయితే అర్థమౌతుందిగానీ మళ్ళీ మాట్లాడ్డం రాదాయె, ఏం చేయడానికి తోచక ఫోన్ పెట్టేశాను, మళ్ళీ రింగయింది. అదే గొంతు - యిందాక అలా పెట్టేసారేం? నా మాటలు మీకు నచ్చలేదా? నేను మిమ్మల్ని చూడతగనా? ఎప్పుడు రమ్మంటావో చెప్పు స్వీట్ అంటోంది. నేనింక కోపం పట్టలేక పోయాను. యూ ఫూల్ యిడియట్ షటప్ అని ఫోన్ పెట్టేసేను, ఆ సమయానికి అదైనా అనగల్గినందుకు సంతోషిస్తూ - తీరా ఫోన్ పెట్టేసేక అయ్యో! ఆయన డైరెక్టరయినా ఆలోచించకుండా అలా తిట్టేనె ఏమౌతుందో అని భయపడ్డాను. ఇంతలోనే రింగయింది ఫోను మళ్ళీ, అదే టోను. ఈ సారి పకపకా నవ్వుతోంది నాకు ఒళ్ళు మండింది. నీ కేమైనా పిచ్చి పట్టిందా? మావారితో నీపని చెపితే యింకేంలేదు. ఆయన సంగతి నీకింకా తెలియదేమో' కోపంతో అవతలి వ్యక్తికి తెలుగు వచ్చోరాదో అనికూడా ఆలోచించకుండా అనేసేను. "అలాగా డార్లింగ్! ఏం చేస్తారేంటి మీ వారు నిన్ను' ఒకవేళ నేనే మీ ఆయన అయి వుంటేనో... నా మట్టబుర్ర అప్పటికిగాని పని చెయ్యలేదు. ఫోన్లో కొంచెం మారినా ఆ గొంతూ, ఆ మాటలూ ఆయనవే ఆయనతోనే నేనింతవరకూ వాగిందని తెలిసేసరికి. నా తెలివి తక్కువతనానికి సిగ్గేసింది. చూసేవా వదినా మీ తమ్ముడిగారి ప్రతాపం. ఒంటరిదాన్ని చేసి ఎంత హడలగొట్టేరో. ఇప్పటికీ ఆయన నన్ను ఏడ్పిస్తూనే వుంటారు, ఫోను రింగవుతోంటే - 'చూడు రాధ మా డైరెక్టర్ గానీ చేసేడేమో. వాడిపని పడదాం" అని. యిదీ శ్రీవారి ప్రతాపం.

"శ్రీవారు నిజంగా చాలా మంచివారు వదినా. ఆయన్ని భర్తగా పొందడం నా పూర్వజన్మ సుకృతమనిపిస్తుంది." ప్రొద్దున్నే ఆయన్ని నేనే లేపాలి ఆయన లేవడానికి లంచం (?) యివ్వాలి కాఫీ నేనే పట్టాలి, టిఫిన్, భోజనం అన్నీ నేను దగ్గర కూర్చుని పెట్టాలి. ఆయనకి కావల్సినవన్నీ నేనే అమర్చాలి. "ఇలా చేస్తే మంచివారా" అంటావేమో కానీ వదినా, ఆయన మంచితనం మాటలతో చెప్పడానికి ప్రయత్నిస్తే నేను ఓడిపోతాను. నన్నెంతో ప్రేమగా చూస్తారు. నేను ముద్దుగా మాట్లాడ్తానట - ఎంతో గారాబంగా పెరిగేనట - పెంకిగా సమాధానం చెప్తానట - అలా మాట్లాడ్తున్న నన్ను చూస్తూనే యుగాలు గడిపేయగలరట. నిద్రాహారాలు కూడా లేకుండా - యిలా ఏదేదో. ఎన్నెన్నో అంటారాయన నేనొక యువరాణినట - "రాధీ, నా రాణీ అని పిలుస్తుంటారు. ఆయన యింట్లో వున్నంతసేపు నేను దగ్గర వుండాల్సిందే. ఒక్క క్షణంకూడా నా ఎడబాటు సహించలేనట్లు నేనెక్కడ వుంటే అక్కడ వుంటారాయన. మరి ఆఫీసులో ఎలా వుంటారండీ' అని అడిగితే అది తప్పనిసరి కాబట్టి అంటారు.

వదినా, ఆయన అనే ఆ గారాబమంతా, నువ్వు చేసినది కాదూ? అదే ఆయనతో చెప్తే అయితే మీ వదినకి ఋణపడి వున్నానన్న మాటనేను అంటారు.

నేను ఈ నాడిలా ఈ మాత్రంగానైనా వుండగల్గుతున్నానంటే కారణం నువ్వే వదినా. నువ్వు అత్తగారింటి కొచ్చి మానేసిన అలవాట్లన్నీ, నేను అత్తగారింటికెళ్ళి నేర్చుకోవలసి వచ్చింది. నీకు పుట్టింట్లో ఫోను, కారు, నౌకర్లు అలవాటు. అత్తగారింట్లో యివేం లేవు. చక్కగా నలుగురిమధ్యలో సోషల్‌గా తిరిగే నువ్వు కూపస్థ మండూకంలా యింట్లో ఉండడానికి అలవాటు పడ్డావు సరదాగా వుండడానికి ఫ్రెండ్స్, పార్టీలు లేక పుస్తకాలని మచ్చిక చేసుకున్నావు. నేనో మరి? నల్గురిలో తిరగటం అలవాటు లేక, చేతకాక ఎక్కడికెళ్ళాలన్నా భయంతో చస్తున్నాను వదినా. నీ అలవాట్లన్నీ నువ్వెలా మార్చుకోగల్గి, యిమిడిపోగల్గేవో గానీ నేనుమాత్రం యింకా అలవాటుపడలేక పోతున్నాను ఈమార్పుకి పెళ్ళయినక్రొత్తలో చదువుకున్న నిన్ను చూస్తే భయంగావుండేది నీకుగర్వంఅనుకునేదాన్ని. నీ ఫ్రెండ్స్, పిక్నిక్‌లైఫ్ - వీటన్నింటిగురించీ నువ్వు చెపుతుంటే గొప్పలు చెప్పుకుంటున్నావనీ, మీ పుట్టింటివాళ్ళకి కారు, ఫోను, నౌకర్లు చాకర్లు అంతా వున్నారనీ, యిక్కడ అదేం లేదని ఎత్తి చూపడానికే నువ్వలా దాబుసరిగా గొప్పకి చెప్తున్నావనీ అనుకునేదాన్ని. ఆశ్చర్యపోతున్నావా వదినా! నాలో నీకు తెలియని భావాలు యిన్ని వుండేవా అని పైన చెప్పినవన్నీ మనసులో అనుకునేదాన్నేగానీ మళ్ళీపైకి నిన్ను ఏమీ అనలేకపోయేదాన్ని. కారణం చదువుకున్న నువ్వంటే నాజూగ్గా బంగారు బొమ్మలా వుండే మావదినంటే నాకెంతోయిష్టంగా

# జ్యోతినై వస్తున్నాను

— "క్రిష్టఫర్"

నేను జ్యోతినై వస్తున్నాను
సమాజంలో
చీకట్లో
అట్టడుగున అజ్ఞానమయంలో
అధోగతికి పోతున్న ధర్మాన్ని
వెదికి తియటానికి
వెలిగించటానికి
నేను జ్యోతినై వస్తున్నాను.
మానవత్వాన్ని మఱచిన మనిషిలో
మసలుతున్న రాక్షసత్వాన్ని
మనిషి మనసులో
అందల మెక్కిన అవినీతిని
అలంకరింపబడిన స్వార్థాన్ని
మండించి మసి చేయటానికి
నేను జ్యోతినై వస్తున్నాను.

శల్యమైన శరీరాలతో
ఉదయం చూడని
రాత్రి జీవులలో
ఆయువు ఎత్తి ఉన్నా,
ధైర్యం చమురు లేక
ఆరిపోతున్న వారి
ఆశా జ్యోతిని
చమురుపోసి వెలిగించటానికి
శుభోదయం చూపటానికి
ఈ సమాజంలోకి
ఈ చీకట్లోకి
నేను జ్యోతినై వస్తున్నాను.

వుండేవి. రానురాను నీకలవాటయిపోయేను నేను. మనిద్దరినీ చూసి - చాలామంది అక్కచెల్లెళ్ళనుకునేవారు కదూ!

మీయింట్లో టేబిల్ మేనర్స్‌కి అలవాటుపడిన నీకు మొదట్లో మనింట్లో క్రిందకూర్చుని భోంచెయ్యాలంటే కష్టమన్పించేది. నడుంనొప్పి వచ్చిందన్నావు కదూ వదినా. అబ్బ ఈపాటిదానికే ఎన్ని వేషాలు వేస్తోందో అని ఆరోజున అనుకున్న నేను ఈనాడు అలవాటులేక ఈ టేబిల్ మేనర్స్ స్పూన్స్ ఫోర్క్స్‌తో పడే అవస్థ చూస్తోంటే .. అనాడు వదినకూడా నాలాగే ఈమాత్రానికి అవస్థపడి వుంటుందేమో అన్పించింది. వదినా, నీలా నేనెప్పటికైనా సర్దుకుపోగలననుకోను. అన్నయ్యని వదిలి నా దగ్గరికి రమ్మనలేనుగానీ, నీ ఆడబడుచుకి పోస్టల్ ట్యూషన్ చెప్పి పుణ్యం కట్టుకోకూడదూ నువ్వు!

నవ్వుతున్నావా నా రాతలకి! నీకేవమ్మా. అలాగే వుంటుంది. నా పనిక్కడ దిన దిన గండంగా వుంది. క్షణానికో పార్టీ, నిముషానికో డిన్నరు. ఛస్తున్నాను వచ్చే పోయే వాళ్ళతో. మొన్న నొకసారి అన్నాను ఆయనతో "ఏమండీ నాకు యింగ్లీషు ట్యూషన్ పెట్టించండి" అని ఆయన విరగబడి నవ్వేరు. "నాదగ్గరే ప్రైవేటు చెప్పించుకోకూడదూ పోనీ" అన్నారు. అంతకన్నా కావల్సిందేముందని చెప్పమన్నాను. ఆయిన ప్రైవేటు. నా చదువూ చూడాలింక. ఆయన ప్రైవేటు ఏమిటో తెలుసా ... అబ్బ! సిగ్గేస్తోంది వదినా! యింకేం నేర్చుకోనూ ఆయన దగ్గర? కాస్త కోపం అభినయించి సీరియస్‌గా అడిగితే, "పిచ్చిరాధా యిప్పుడేముయిందని నీకీ కంగారు? వచ్చిన క్రొత్తలోకంటే యిప్పుడు నయమూ కాదా! ఈ లైఫ్‌కి అలవాటు పడుతున్నావా లేదా? అలాగే క్రమ క్రమంగా అంతా నీకే అలవాటవుతుంది. అంతేగాని దీన్నిగురించి లేని పోని ఆలోచనలెందుకు పెట్టుకుంటావు?" అని మళ్ళీ ప్రైవేటు చెప్తారు.

వదినమ్మా. యివీ నీ ముద్దులఆడబడుచు కొత్త కాపురం ముచ్చట్లు. అన్నీ అలా సిగ్గు లేకుండా వ్రాసినందుకు నువ్వుగానీ సిగ్గు పడటం లేదుకదా! ఏమోబాబూ. నీతో అంతా చెప్పాలన్పించింది. చెప్పేశాను. అయినా నాకూ నా వదినకీ మధ్యలో ఉండడానికి ఆ సిగ్గు కెన్నినేం గుండెలుండాలి!

ఉత్తరం చాల పెద్దదయిపోతున్నట్లుంది. నువ్వూహించినదాని కంటే ఎక్కువగానే వ్రాసేనేమో కదూ! ఇన్ని రోజులూ ఉత్తరం వ్రాయలేదన్న కోపం, బెంగ తీరినట్లేగా.

ముగించే ముందు ఒక మాట. ఈ ఉత్తరం గనక అమ్మావాళ్ళు చూస్తే "ఒక్కగానొక్క కూతురిని పార్టీలూ, క్లబ్బులూ అంటూ పాడుచేస్తున్నాడు బాబోయ్ అల్లుడు" అని నానా హంగామా చేస్తారేమో ఇవేం చెప్పకుండా హాయిగా సంతోషంగా ఉంటున్నానని చెప్పు వాళ్ళకి. ఏం? అన్నయ్యని చాలా అడిగినట్లు చెప్పు. అన్నట్లు వదినా. అమ్మావాళ్ళ సంగతి అలావుంచి. యీ వుత్తరం చదివి నువ్వుగానీ, అన్నయ్యగానీ వస్తారేమో కంగారుపడి నాకేం భయాలేమీ. శ్రీవారన్నట్లు ఎడ్జస్టయిపోతానులే. వెంటనే జవాబు వ్రాస్తావుకదూ? ఈ పరిస్థితిలో నీ ఉత్తరం కంటె నా కానందం కల్గించేది యింకొకటుండదు.

నీ జవాబుకోసం ఎదురు చూస్తూవుంటాను మరి.

నీ
రాధ.

చాలా రోజులుగా రాధ దగ్గరనుండి ఉత్తరం రాకపోవడం మాలతికి కంగారు కల్గించింది. పెళ్ళిలో చాలామంది "పెళ్ళికొడుకు చాలా కోపిష్టట" అని అనుకుంటోంటే వింది. రాధ ఎలావుందో అక్కడ. ఎందుకని యిన్నాళ్ళయినా ఉత్తరం వ్రాయలేదో అని గాభరాపడ్తూ రోజూ పోస్ట్‌మన్ కోసం పడిగాపులు పడి కూర్చుంటోంది. ఆ రోజు రాధ ఉత్తరం చదివిన మాలతి హాయిగా ఊపిరి పీల్చుకుంది. రాధ ఉత్తరం వ్రాసిన తీరు చూసి ఛ! అనవసరంగా ఏదేదో అనుకున్నాను! ఎంత అమాయకంగా వ్రాసిందో పిచ్చి పిల్ల అని నవ్వుకుంది తను వెళ్ళి రాధ దగ్గర కొన్నిరోజులుండి వస్తే బాగుండును... రాధకి కాస్త ధైర్యంగానువుంటుంది. ముచ్చటయిన వాళ్ళ కాపురం తాను చూచినట్లుగాను ఉంటుంది అనుకుంది మాలతి

ఆఫీసునుండి వచ్చిన మోహన్‌కి రాధ ఉత్తరం అందించింది ఇన్నాళ్ళకి చెల్లెలు జ్ఞాపకం వచ్చిందన్నమాట రాధమ్మకి అంటూ ఉత్తరం చదివేరు. ఉత్తరం పూర్తి చేసిన మోహన్ నవ్వుకుంటోంటే యిదే అదననుకుని అడిగింది మాలతి.

"ఏమండీ, రాధనిచూసి చాలా రోజులయింది. ఈ ఉత్తరం చదివాక మరీ చూడాలనిపిస్తోంది. రాధ దగ్గరకొకసారి వెళ్ళి వద్దామా?"

"బాగానేవుంది లేడికి లేచిందే ప్రయాణమన్నట్లు నాకు సెలవు దొరకద్దూ."

"పోనీ నే వెళ్ళిరానా?" ఆత్రంగా అడిగింది మాలతి.

"మరి నేనేమవ్వాలి? ఒక్కడినీ నువ్వులేకుండా ఎలా వుండడం?"

"అబ్బ! త్వరగా వచ్చేస్తానుకదండీ ప్లీజ్. మీరు చాలా మంచివారట కదూ" బ్రతిమాలింది మాలతి.

"అలాగండీ పెళ్ళయిన యింత కాలానికి మా మంచితనం శ్రీమతిగారు గుర్తించారన్నమాట"

"పోండి, మీరెప్పుడూ యింతే. ఎప్పుడూ ఏమీ అడగనిదాన్ని, యింతకాలానికిది అడిగినందుకైనా ఒప్పుకోవచ్చునే." అలక వహించింది మాలతి.

చివరికెలాగయితేనేం సాధించింది. మోహన్ని ఒప్పించింది, తర్వాత అత్తగారికి అంతా వివరించి అందరిచేత సరేననిపించుకుని రాధ దగ్గరికి హఠాత్తుగా వెళ్ళి రాధని ఆశ్చర్యంలో ముంచాలని మోహన్ టెలిగ్రాం యిస్తానన్నా వద్దని వారించి, బయల్దేరింది మాలతి.

* * *

"రాధ నువ్వు మనిషివా, పశువ్వా. ఆ ఫ్లవర్ వాజ్‌లో ఎండిపోయిన పువ్వులు తీసి మార్చాలని కూడా నీకు తెలియలేదన్నమాట ఆ దయాల్‌గాడికి బుద్ధి లేకపోతే నీ బుద్ధేమయింది? అంతమంది పెద్దమనుష్యులు వచ్చి వెళ్ళారిప్పుడు? ఏమనుకుని వుంటారు? దీనిమీద ఏష్ట్రే ఎక్కడ తగలడింది? తమరు వెలగబెట్టే ఎంబ్రాయిడరీ సామానంతా ఈ టేబిల్ మీదా పెట్టడం? ఇది డ్రాయింగ్ రూమని తెలియదూ నీకు? డర్టీ క్రీచర్. ఎన్నిసార్లు చెప్పాలి నీకు?" భర్తమనిషి కేకలు వినిపించింది

అప్పుడే యింట్లో కడుగు పెట్టబోతున్న మాలతి లోపలినుంచి ఆ మాటలు వినబడటంతో గుమ్మం వెనకే ఆగిపోయింది. ఆ గొంతు శ్రీధర్‌దని పోల్చుకుని నిర్ఘాంతపోయింది. రాధ అంతగా వర్ణించిన శ్రీధర్, అంత చిన్నవిషయానికి రాధనలా కేకలేసి దెయ్యా చేసుకుంటాడా!" నమ్మలేక పోతోంది మాలతి ఏం అర్థంకాని అయోమయ పరిస్థితిలో వున్న మాలతికి టకటకమంటూ బూట్ల చప్పుడు తనవైపుకే వస్తున్నట్లు వినబడటంతో ఉలిక్కిపడి ఆ స్థితిలో శ్రీధర్ కళ్ళ బడటం యిష్టంలేక ప్రక్కనేవున్న మెట్లగదిలోకి దూరింది.

శ్రీధర్ వెళ్ళిపోయినట్లు కారు చప్పుడువిని నిర్ధారణ చేసుకునే లోపలికి వెళ్ళింది. లోపలికి మనిషి వచ్చినట్లుకూడా తెలియని పరిస్థితిలో ఏడుస్తోంది రాధ. మాలతికంతా అయోమయంగా వుంది.

'రాధా' సౌమ్యంగా పిల్చింది మాలతి.

ఆ కంఠస్వరానికి ఉలిక్కిపడి తలెత్తినరాధ వదినని చూసి ఆత్రపడింది గబగబా కళ్ళు తుడుచుకుంటూ అదేంటి వదినా చెప్పాపెట్టకుండా యిలా వచ్చేసేవు అంతా కులాసాయేనా నవ్వడానికి ప్రయత్నిస్తూ అడిగింది

"అంతా బాగానే ఉన్నారుగానీ, నువ్వెందుకలా ఏడుస్తున్నావు?"

"నేను ఏడుస్తున్నానా! భలేదానివేలే కంట్లో ఏదో నలకపడితేనూ"

రాధా నన్ను బుకాయించడానికి ప్రయత్నించక వదు శ్రీధర్ మాటలన్నీ విన్నాను నేను. ఇంకా చెప్పాలంటే నిన్నుకొట్టిన చప్పుడుతోసహా అంతా వినబడింది.

"నిజంగానా వదినా" ఏడుపు ఆపుకోవడానికి ప్రయత్నిస్తూ అడిగింది రాధ

'నా దగ్గర నీకు దాపరికమెందుకు రాధీ! ఏం దాచకుండా జరిగినదంతా చెప్పవూ? నీ ఉత్తరం చూసి, ముచ్చటైన నీ కాపురం చూడాలని ఎంతో ఆత్రంగా వచ్చేను. ఇదంతా ఏమిటి రాధీ?'

ఇంక దాచి లాభం లేదనుకుంది రాధ తను చెప్పకపోయినా రెండురోజు లిక్కడ వుంటే వదినకంతా తెల్సిపోతుంది, అనుకుని తన్నదినరిగా చెప్పింది రాధ

వదినా. నువ్వు చూసిందిగానీ, నేను చెప్పేవి గానీ నువ్వు ఎవ్వరికీ, అమ్మావాళ్ళకే కాకుండా చివరికి అన్నయ్యకు కూడా చెప్పకూడదు, సరేనా."

అలాగే నని ఒప్పించుకుంది మాలతిచేత.

"వదినా నేనిక్కడకి వచ్చినప్పటినుండీ యిదే ఆయన తీరు. నేను ఒట్టి పల్లెటూరి మొద్దునట. కల్చరల్ లెస్ బ్రూట్‌నట. సోషల్‌గా వుండలేనట. నల్గురిలో మసలటం నన్ను పాతి పెట్టినా నేను తెల్సుకోలేనట. నా కంటే యింట్లో పని చేసే దాని వేష భాషలు కట్టు బొట్టు ఎంతో బాగుంటాయట, పని దానికున్న విలువకూడా ఈ



# నా దేశంలో ఒక రోగమిది

శ్రీవత్స

"మంగళా... అపరాహ్ణం దాటి వుంటుంది అవునా..." పద్మాసనంలో కూర్చొని ధ్యాన సముద్రంలో మునిగిన అంతర్ధాన స్వాములవారు. అతి ప్రశాంతంగా తమ విప్పారే కళ్ళని కదిల్చి గంభీరస్వరంతో పలికారు.

మంగళ మోములో సందివ్వ కళలు వెల్లివిరిశాయి.

స్వాములవారి శిష్యాగ్రేసరుడు అనతిమేరకు విసురుతున్న మయూరపింఛపు వింజామరను వియ మితస్థలంలో పదిలంగా నిలిపింది. స్వామి పాదార విందాన్ని కుసుమలతో అర్చనచేసింది. కమండలంలోని మంత్రతీర్థాన్ని మూడుమార్లు చిలకరించింది.

"అనతికాలంలో దోసిలొగ్గితివి స్వామి... కటాక్షించి కరుణను వర్షించవేమమ్మ..." పన్నమస్వరంతో అని, మోకాళ్ళమీద నిల్చొని, చేతులుచాచి దోసిలి పట్టింది మంగళ.

స్వామి నవ్వి నవ్వనట్లుగా పెదవులు కాటించి ప్రక్కనే తామరాకు దొప్పలో వున్న విభూతిలో చిటికెడు పట్టి మంగళ నొసలుపై వుంచారు.

మంగళ ముకుళిత హస్తాలతో స్వామి పాదా లను ముద్దాడి లేచి చేగంటలను మ్రోగించింది.

పర్ణశాల వెలుపల స్వామి దర్శనానికై వేచి వున్న భక్తకోటి చేగంట మ్రోతకు వులిక్కి పడింది. బారుగా కూర్చొంది.

తమ పాపాలని తరగాలని కోరుతూ ప్రతిరోజూ వల పుష్పాదులతో, ఫలమూలాలతో, అంతకంటే విలువైన నిత్యాల పళ్ళాలతో స్వామిదర్శనానికై వేచివుంటారు. వాళ్ళలో ఒక వ్యక్తికి మాత్రమే స్వామి దర్శనం లభిస్తుంది. అతనెవరయ్యేదీ ఎవరికీ తెలీదు. గరీబు కావొచ్చు. నవాబు కావొచ్చు. అదంతా స్వామి అనుగ్రహం. అతనికి మాత్రమే పాప పరిహారం.

అపరాహ్ణం మ్రోగు చేగంట స్వామి ఏకాంత ధ్యానానికి సూచిక. ఆ తదుపరి పర్ణశాల పరి సరాల్లోకి ఎవరూ రాకూడదు. వస్తే, స్వామి శాపానికి గురికాక తప్పదు.

స్వామి దర్శనం లభించని అశేషభక్తకోటి గర్వంగా నిట్టూరుస్తూ, రెండు చెంపలేసుకొని, కనిపించని స్వామికి మనసులోనే తలుచుకొంటూ తెచ్చినవన్నీ అక్కడే స్వామి అనుగ్రహానికై అర్పణచేసి కదిలి పోతుంది.

మూన్నెళ్ళ క్రితం ఆ పల్లెకు వేంచేసిన అంతర్ధాన స్వాములవారి మహిమ ఓ వక్షానికి యోజనం మేరకు వ్యాపించింది.

దీర్ఘకాలిక వ్యాధిపీడితులను స్వాములవారు చిటికెడు విభూతి విసిరి అదిదైవకరుణా వర ప్రసాదంగా స్వీకరించి, సాంబ్రాణి పొగతో, కర్పూరహారతితో, మున్నాళ్ళు, మున్నాళ్ళు తులసీ దళంతో స్వీకరిస్తే సమస్తవ్యాధి విముక్తి నొందు తారు.

వైరాగ్యంలో కుదిరిపోయేవారికి మంత్రోప దేశం చేస్తారు. వేకువపక్షం కన్పించినవేళ, అభ్యంగనస్నాన మాచరించి, యిష్టదైవాస్తుతి దండకం పఠించి, కర్పూర నీరాజనాన్ని మూడు మార్లు త్రాగి, స్వామి వుపదేశించిన మంత్రాన్ని లోలో నూటాపదకొండుసార్లు పఠించాలి. అప్పటికి వేకువరేఖలు తూరుపుకొండలమీద ప్రయాణ సన్నా హాలు ముగించుకుంటాయి. అలా నూటపదకొండు రోజులు నిగ్రహంతో చరిస్తే, - వైరాగ్యవిముక్తి చేకూరడమేకాక, భోగభాగ్యాలు కూడా లభిస్తాయి.

అష్టదరిద్రుల కొలయమైన మానవాళిని స్వాములవారు ఎన్నడోగాని పలుకరించరు. ఆ చూపులకు ఎవరూ వ్యాఖ్యానం చేయకూడదు రోజూ ఓ ఝాముసమయం తల్లక్రిందులుగా నిల్చొని స్వామి నామాన్ని తన్మయీభావంతో జపిస్తే - జీవితం సిరిసంపదలతో విలసిల్లుతూ వైభవోపేతంగా సాగి పోతాయి.

అవసిద్ధికీ, సంతాన ప్రాప్తికీ స్వామి సేవలో ఓ రోజు వరించి తరించాలి. స్వామి పాదార విందాన్ని కుసుమలతో అర్చించి, సుగంధద్రవ్యాలతో కడిగి, ముమ్మారు ముద్దాడాలి. స్వామి కటాక్షవీక్ష యాచిస్తూ, సంధ్యారాగంలో స్వామి ఏకాంత వుపాసనలో సహకరించాలి. ఆ సేవలో స్వామి మనసు రంజితమయితే మునినాడు నందివర్ధనా అను మంత్రించి యిస్తారు. వాటిని తలలో తురుము కుంటే కోరిక సిద్ధిస్తుంది, జీవితం రాగ ప్రఫుల్లమవు తుంది.

"భక్తాగ్రేసరా, యిప్పుడేం చేయను" పర్ణశాల బయట భక్తకోటి కానుకలు లెక్కించుతున్నతనితో దీనంగా అంది మంగళ.

"దేవీ ప్రాంజలీ సన్నాహం కుమారీ..." శిష్యా గ్రేసరుడు చిర్నవ్వుతో పలికాడు.

మంగళ తలూపి స్వామి ఎదురుగా వచ్చింది. ధ్యాన సముద్రంలోంచి బయటికొచ్చిన స్వామి దోసిలినిండా గులాబీరేకులు తోడ్కొని, వొక్కొ క్కటే జారవిడుస్తున్నాడు.

మంగళ అయోమయంగా చూడసాగింది. తను చెప్పాలనుకున్నది చెప్పలేక పోతూంది. నోరు పెగలడం లేదు. ప్రశ్నించడం భావ్యమో, కాదో, వూహాతీతంగా వుందామెకు.

మంగళ ఆ గ్రామంలోని ఒక బ్రాహ్మణుని కుమార్తె పెళ్ళయింది. కాని భర్తకు రైలు ప్రమాదంలో దాపురించిన అంగవైకల్యానికి ఆమె యవ్వనం విస్తార లేకపోయింది. ఆశలు, ఆనందాలు, కన్నీళ్ళ కార్చాయి. యీ వైరాగ్యం మంగళ కంటే ఆమె భర్తనే అధికంగా కృంగ

---

యిందులో నాకు లేదు వదినా. అమ్మిందుకే వినుకోవడం తిట్టడం, కొట్టడం, నా పొడే కిట్టడంలేదాయ నకి

'మరి శ్రీవారెంతో మంచివారంటూ నువ్వు వ్రాసిన ఉత్తరం...' రాధ మాటలకు అడ్డువస్తూ వుండబట లేక అడిగింది మాలతి.

'ఉన్నది వ్రాస్తే మీరంతా బాధపడ్తారని తెలుసు. ఒక్కగానొక్క కూతురిలావుందని తెలిస్తే అమ్మ గుండె ఆ క్షణాన్నే ఆగిపోతుంది. నేను మీకు వ్రాసినదంతా నా ఊహాగానం వదినా. నేను కన్న పగటి కలలు. అయినా యిప్పుడు మాత్రం ఏమయింది? ఆయన నిజంగానే మంచివాడు. నేనే ఆయనకి తగను వదినా. నేనే ఆయనకి తగను" అంటూ మాలతి ఒళ్ళో మొహం దాచుకొని బావురు మంది రాధ.

నోట మాటరాకుండా విస్తుపోయింది మాలతి.

★